పేద మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

మహిళలకు కుట్టుమిషన్లను అందజేస్తున్న రుద్రూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌పహాడే

రుద్రూర్, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లను ఆదివారం పంపిణీ చేశారు. బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌కు చెందిన సుజాత, శక్కర్‌నగర్‌కు చెందిన అలిమా బేగం ఇద్దరికి కుట్టు మిషన్లు అందజేసినట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ పహాడే తెలిపారు. జిల్లా గవర్నర్లు వేమురి లక్ష్మి, పోలవరపు బసవేశ్వరరావు, సీనియర్ సభ్యులు కొడాలి కిశోర్, వై.శ్రీనివాస్, శ్రీధర్, సతీశ్ పాల్గొన్నారు.

మైనార్టీ కళాశాల తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

కోటగిరి, సెప్టెంబర్ 15 : మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాలను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. వంటశాల, మరుగుదొడ్లను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందజేస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్, సిబ్బంది ఉన్నారు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి

కోటగిరి, సెప్టెంబర్ 15 : కమ్యూనిస్టుల ప్రాణత్యాగాల ఫలితమే నాటి హైదరాబాద్ సంస్థానం భారత్ విలీనం అని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ అన్నారు. కోటగిరి బస్టాండ్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధులకు నివాళులర్పించారు. ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలకు గుర్తుగా వారోత్సవాల సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, నల్ల గంగాధర్, బర్ల సునీల్‌కుమార్, బుడాల రాములు, శరత్, హన్మాండ్లు, సంజీవ్, నాగేశ్, సాయిలు పాల్గొన్నారు.

విజయ్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు, ముఖ్యఅతిథులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 15 : విజయ్ హైస్కూల్‌లో ఆదివారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు కార్యదర్శి డాక్టర్ అమృతలత తెలిపారు. కార్యక్రమంలో ఐడీఎల్ ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్లు తారాచౌదరి, కె.విజయలక్ష్మి, కరస్పాండెంట్ ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ వసంత, సుజాత, విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముప్కాల్, సెప్టెంబర్ 15: మెండోరా మండలం దూద్‌గాం గ్రామానికి చెందిన కత్రి విఠల్(50) నిర్మల్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు మెండోరా ఎస్సై నారాయణ తెలిపారు. విఠల్ ఈనెల 11న మద్యం కోసం డబ్బులు కావాలని భార్య సుశీలతో గొడవ పడి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అతనిని భార్య దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. విఠల్ స్వగ్రామం బీర్కూర్ మండలం మీర్జాపూర్. కూలీ పనులకోసమని పదేండ్ల క్రితం మెండోరా మండలం దూద్‌గాం గ్రామానికి కుటుంబంతో వచ్చాడు. మద్యానికి బానిసైన విఠల్ తరుచూ భార్యతో గొడవపడుతూ ఉండే వాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శ్రీవారి కల్యాణం

సుభాష్‌నగర్/బోధన్, సెప్టెంబర్ 15 : జిల్లాకేంద్రంలోని జెండా బాలాజీ మందిరంలో ఆదివారం శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని శ్రీదేవీ భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. ఆగమ శాస్త్ర పద్ధతిలో ఆలయ అర్చకులు నాగరాజాచారి, జయరాం జోషి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

గ్రామాల్లో వినాయక నిమజ్జనం

జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న పూజలు, అన్నదానాలు

రుద్రూర్ చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న శ్రీకృష్ణ గణేశ్ మండప నిర్వాహకులు

నగరంలోని గణపతుల బావి వద్ద నిమజ్జనం చేస్తున్న పట్టణవాసులు

బోధన్‌లో శోభాయాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్, ఏసీపీ, ప్రజాప్రతినిధులు, నాయకులు

కందకుర్తిలో గణేశ్ శోభాయాత్ర ..

గణపతుల బావి వద్ద నిమజ్జనం చేసేందుకు విగ్రహాన్ని తీసుకువస్తున్న మహిళలు

రుద్రూర్‌లో నవయుగ గణేశ్ మండలి వద్ద 108 రకాల నైవేద్యాలతో పూజలు

రుద్రూర్‌లో సార్వజనిక్ గణేశ్ మండలి వద్ద 74 రకాల నైవేద్యాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 15 : జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు నిమజ్జనానికి తరలాయి. మండపాల్లో నిర్వాహకులు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆదివారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలను అందంగా అలంకరించి, డీజే చప్పుళ్ల మధ్య యువత నృత్యాలు చేస్తూ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. చెరువుల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో పాటు వివిధ శాఖల సిబ్బంది బందోబస్తును ఏర్పాటు చేశారు.

డిచ్‌పల్లి, ధర్పల్లి, రూరల్, ఇందల్వాయి, మోస్రా, చందూర్ తదితర మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని ఆదివారం నిర్వహించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని గోసంగి కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు భూకైలాస్ నాటక ప్రదర్శన నిర్వహించారు. కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. రుద్రూర్ మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేశ్ మండలి వద్ద నిర్వాహకులు ఆదివారం 74 రకాల నైవేద్యాలు సమర్పించి, పూజలు చేశారు. 74 ఏండ్లుగా మండపాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో 74 రకాల నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు. నవయుగ గణేశ్ మండలి వద్ద 108 రకాల నైవేద్యాలతో వినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేశారు. శ్రీకృష్ణ గణేశ్‌మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడూకు వేలం వేయగా రూ. 6 వేలకు కోడె శంకర్ దక్కించుకున్నారు.

నగరంలోని వినాయకుల బావి వద్ద..

సుభాష్‌నగర్/ ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న గణపతుల బావి వద్ద పలు మండపాల నిర్వాహకులు, నగర వాసులు ఆదివారం విగ్రహాలను నిమజ్జనం చేశారు. 3 ఫీట్ల లోపు ఉన్న విగ్రహాలను గణపతి బావిలో నిమజ్జనం చేశారు. ఆదివారం కావడంతో కుటుంబీకులు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చి సందడి చేశారు. ఆదివారం 800 గణపతులు నిమజ్జనమైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. బావిలో నీటిని శుభ్రం చేసేందుకు 10 మంది కార్మికులను నియమించినట్లు అధికారులు తెలిపారు.

బోధన్‌లో క్రేన్ సహాయంతో నిమజ్జనం..

నగరంలోని మండపాల వద్ద పూజలు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 15 : జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసి మండపాల వద్ద ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. పలు మండపాల వద్ద నిర్వాహకులు ఆదివారం హోమాలు, ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేపట్టారు. నగరంలోని 9వ డివిజన్ పరిధిలోని 9 మండపాల వద్ద బీఆర్ఎస్ యువ నాయకుడు డిలోడ్ ఆకాశ్ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సంతోష్‌నగర్, శ్రీరామ్‌నగర్, సాయినగర్ -3, 4, ఇంద్రాపూర్ తదితర మండపాల వద్ద అన్నదానం చేశారు. బోధన్ పట్టణంలోని రాకాసీపేట్, శక్కర్‌నగర్‌లలో వినాయక నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలను ప్రారంభించారు. రాకాసీపేట్, భీమునిగుట్ట వద్ద ప్రధాన రథాలకు సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించారు. కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి. బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండా, ఊట్‌పల్లి తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్, ముల్లంగి(బీ), మాక్లూర్, బోంకన్‌పల్లి, అమ్రాద్, మదన్‌పల్లి, మానిక్‌బండార్,ఒడ్యాట్‌పల్లి, కల్లడి, డీకంపల్లి, తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనం నిర్వహించారు. మండపాల వద్ద లడ్డూలకు వేలం నిర్వహించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి, బోర్గాం, దూపల్లి, కూనేపలి, బాగేపల్లి, దండిగుట్ట, సాటాపూర్, నీలా క్యాంప్, ఇతర గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాన్ని నిర్వహించారు. నవీపేట మండల కేంద్రంలోని తాడ్‌గామలో గణేశ్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఎస్సై వినయ్ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు.

కమ్మర్‌పల్లిలో నిమజ్జనానికి తరలుతున్న పద్మశాలీ సంఘం వినాయకుడు

వేల్పూర్‌లో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు

నవీపేట మండల కేంద్రంలోని శివాజీనగర్‌లో లంబోదరుడికి ప్రత్యేక పూజలు ..

ఘనంగా ఇంజినీర్స్ డే

ఖలీల్‌వాడి/ సిరికొండ, సెప్టెంబర్ 15 : మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్‌డేను నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాల ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మకరంద్ హాజరై మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అంకితభావంతో పనిచేసి చిన్నస్థాయి నుంచి భారతరత్న అయ్యారని అన్నారు. అనంతరం కళాశాల ఉత్తమ విద్యార్థులకు బిగాల కృష్ణమూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10 వేలతో పాటు సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య విద్యార్థులకు మోక్షగుండం గొప్పతనాన్ని వివరించారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ మకరంద్, అధ్యాపకులు

వినాయకుల నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

శక్కర్‌నగర్/వేల్పూర్/ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 16: బోధన్ పట్టణంలో వినాయకుల శోభాయాత్రతోపాటు నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. బోధన్ శివారులోని పసుపువాగు నిమజ్జనం ఏర్పాట్లను ఆదివారం రాత్రి అధికారులతో కలిసి పర్యక్షించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న విగ్రహాలు బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని బావిలోనే నిమజ్జనం చేస్తారని, పెద్ద విగ్రహాలు పసుపు వాగులో చేస్తారని ఆయన సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌తో పాటు లా అండ్ ఆర్డర్ డీఎస్పీ కోటేశ్వర్ రావు, ఏసీపీ శ్రీనివాస్ బోధన్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. వేల్పూర్‌లో సోమవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిమజ్జనం నిర్వహించే దారిలో, రామాలయం వద్ద విద్యుత్ వైర్లను ట్రాన్స్‌కో అధికారులు సరిచేశారు. చెరువు దగ్గర స్థానిక గ్రామకమిటీ ఆధ్వర్యంలో క్రేన్ ఏర్పాటు చేశారు. నిమజ్జన నిర్వహించనున్న ఆర్మూర్‌లోని గుండ్ల చెరువును చైర్‌పర్సన్ లావణ్య కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మోర్తాడ్/ఏర్గట్ల, సెప్టెంబర్ 15: బాల్కొండ నియోజకవర్గంలోని మానాలలో రుద్రంగి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం 14 మంది బాధితులకు రూ.3లక్షల 25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. చెక్కులు మంజూరు చేయించిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూతురు చిన్న సాయన్న బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గ్రామంలో పది మందికి రూ.లక్ష 71 వేల విలువైన చెక్కులను వారు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉప సర్పంచులు కట్కం సాగర్‌రెడ్డి, చిలుక కిషన్, పార్టీ మండల నాయకులు భూషణవేణి గంగాధర్ గౌడ్, హిమామ్, మేర తిరుపతి, ప్రవీణ్ యాదవ్, శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానాలలో చెక్కులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బట్టాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విద్యార్థినులకు అభినందన

రెంజల్, సెప్టెంబర్ 15 : మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన ఇద్దరు మండల టాపర్ విద్యార్థినులకు జిల్లా కేంద్రంలోని ఖవాతిన్ ఫంక్షన్ హాల్‌లో ఏఐటీటీఏ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించినట్లు హెచ్ఎం అబ్దుల్ ఖరీం తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను రెంజల్ మండలం నుంచి టెన్త్‌లో 9.2 జీపీఏ సాధించిన విద్యార్థినులు హుమెరాజైనబ్, మిజ్బాహమీన్‌ను ఏఐఐటీఏ రాష్ట్ర అధ్యక్షుడు యాఖీనుద్దీన్ శాలువాతో సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా పాటుపడిన ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇలియాస్ హైమద్, ఆరిఫ్ ఖలీల్, బోధన్ మండలాధ్యక్షుడు నయీమొద్దీన్, కందకుర్తి ఉర్దూ మీడియం హెచ్ఎం అబ్దుల్‌ఖరీం, ఉపాధ్యాయుడు ముదాసిర్‌ఖాన్, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినులను సన్మానిస్తున్న టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

జేసీఐ (జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్) ద్వారా విశిష్ట సేవలందిస్తున్న నిజామాబాద్ జేసీఐ జోన్ ఆఫీసర్ జిల్కర్ నయన్ ఇంటర్నేషనల్ పిన్ అవార్డు, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. హైదరాబాద్‌లో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో జేసీఐ జాతీయ అధ్యక్షుడు రికేశ్‌శర్మ చేతుల మీదుగా అవార్డు, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఆయనతోపాటు ఇందూర్ అధ్యక్షుడు మనోజ్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. - ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 15

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎల్కట్రిషన్ (డిప్లొమా ఎల్కట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి స్రూప్, ఫోటో, స్టడీ రిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు. NTZ-340395

PASSPORT LOST

★ I, YELLE ADILAKSHMI W/o. DYAPA RAJU R/o.H.No.1-106, Narsanaapally(v), Kamareddy (Mdl&Dist).నా యొక్క పాస్‌పోర్ట్ నెం. T8358829 గలదు.నర్సన్నపల్లి నుండి రామాయంపేటకి బైక్‌పై వెళ్లుచుండగా ఎక్కడో పోయినది. ఎవరికైన దొరికినచో సం॥ 9701857040. NTZ-340100

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సద్దుమణిగిన వివాదం

ముప్కాల్, సెప్టెంబర్ 15: మండల కేంద్రంలో పాత జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మార్కెట్ యార్డ్ స్థలం వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటు విషయంలో ఏర్పడిన వివాదం ఆదివారం సద్దుమణిగింది. మండల కేంద్రంలో శివాజీ విగ్రహం ఏర్పాటు పనులకు శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. దీనిపై ఓ వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అదేరోజు రాతపూర్వకంగా వీడీసీకి ఫిర్యాదు అందించారు. దీంతో గ్రామస్తులు, శివాజీ యూత్ సభ్యులు ఆదివారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఏసీపీ బస్వారెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి వచ్చి ఇరువర్గాలతో మాట్లాడి శాంతింపజేశారు.

సమన్వయం పాటించాలి

శివాజీ విగ్రహం ఏర్పాటు విషయంలో గ్రామస్తులు సమన్వయం పాటించాలి. గ్రామంలో ఇరువర్గల వారు కక్ష సాధింపు చర్యలకు పోకుండా శాంతియుతంగా ఉండాలి. గణేశ్ నిమజ్జన ఉత్సవాల అనంతరం శివాజీ విగ్రహ ఏర్పాట్లు చేసుకోవాలి. - బస్వారెడ్డి, ఏసీపీ

టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్

కంఠేశ్వర్, సెప్టెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి.. మహేశ్‌కుమార్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.

అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులు

కోటగిరి, సెప్టెంబర్ 15 : అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేశారు. కోటగిరిలోని ప్రభుత్వ పాఠశాలలో 1991 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన సుదర్శన్ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న చిన్న నాటి మిత్రులు దవాఖాన ఖర్చుల నిమిత్తం తమవంతు సాయంగా రూ. 20 వేలు బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, రమేశ్, ఎల్లప్ప, అయ్యూబ్ ఉన్నారు.

రథం అందజేత

ఎడపల్లి, సెప్టెంబర్15: మండల కేంద్రంలోని నయాబాదులో ఉన్న మహాలక్ష్మీ మందిరం వినాయక మండలపాల నిర్వాహకులకు గ్రామానికి చెందిన నాయకులు కందగట్ల రాంచందర్ రథాన్ని తయారు చేయించి ఆదివారం అందజేశారు. బోధన్ రూరల్ సీఐ నరేశ్, ఎస్సై వంశీకృష్ణారెడ్డి హాజరై దాతను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల శ్రీనివాస్, నాయుడి శంకర్, ఎల్లయ్య యాదవ్, మల్లెపూల శ్రీనివాస్ తదితరులలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం బారిన పడి కోలుకోగా పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. - ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 15

రైతు ధర్నా వాయిదా

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్15: తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 19వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

- **తిర్మన్‌పల్లిలో రక్తదాన శిబిరం** - ఇందల్వాయి, సెప్టెంబర్ 15 : మండలంలోని తిర్మన్‌పల్లి పాఠశాల ఆవరణలో గ్రామ యువకులు ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది సుమలత, పోతన్న, గంగాధర్ హాజరై రక్త సేకరణచేసి, రక్తదానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యువకులు నితీశ్, అరుణ్, గంగాధర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.
- **కూరగాయల దుకాణంలో చోరీ**- రుద్రూర్, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కూరగాయల దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. తాళం పగులగొట్టి చిల్లర డబ్బులతో పాటు కూరగాయలను ఎత్తుకెళ్లారు. ఇప్పటివరకు ఈ దుకాణంలో సుమారు ఐదు సార్లు చోరీ జరిగింది. పోలీసులు నిఘా పెట్టాలని యజమాని, స్థానికులు కోరుతున్నారు.
- **పేకాటరాయుళ్ల అరెస్ట్** - వినాయక్‌నగర్/ ధర్పల్లి, సెప్టెంబర్ 15 : జిల్లాకేంద్రంలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలోని పూలాంగ్ ప్రాంతంలో ఆదివారం పేకాట స్థావరంపై పక్కాసమాచారం మేరకు దాడిచేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ. 15 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడుగు శివారులో పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.
- **ఇసుక వ్యాన్ పట్టివేత** - ధర్పల్లి, సెప్టెంబర్ 15 : ధర్పల్లి గ్రామశివారులో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వ్యాన్‌ను ఆదివారం పట్టుకొకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. వ్యాన్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.
- **గణపతి హోమం** -బోధన్ పట్టణంలో బ్రాహ్మణసేవా సమాజ్ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. 70 ఏండ్లు పైబడిన బ్రాహ్మణ దంపతులకు బ్రాహ్మణ సేవా సమాజ్ ప్రతినిధులు సత్కరించారు.
- **అన్నదానం** - వేల్పూర్, సెప్టెంబర్ 15: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యుజన సంఘాలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.
- **గణేశ్ నిమజ్జనాలు శాంతియుతంగా జరుపుకోవాలి** - బాల్కొండ, సెప్టెంబర్ 15: మండలంలోని ప్రజలు, భక్తులు గణేశ్ నిమజ్జనోత్సవాలను శాంతియుతంగా జరుపు